# FORUM FOR GOOD GOVERNANCE

**REGISTRATION NO. 653/2009**

President :
**M. Padmanabha Reddy** I.F.S.(R)

Vice President :
**S. Gopal Reddy** I.P.S.(R)

Secretary :
**Soma Srinivas Reddy** B.E
Founder: M/s. SSREC

Joint Secretary :
**P. Bhaskar Reddy**
Managing Partner
PBR Select / Social Activist

Treasurer :
**N. Sridevi**
Advocate

Executive Committee :

**P.K. Jha** I.F.S.(R)

**T. Vivek**
Former Member, TGPSC

**Capt. M. Suresh Reddy** B.E
(Retd. IAF)

**V. Arvind Reddy**
All India Sarva Seva Sangh
President

**M. Venkata Rao** C.T.O.(R)

**C. Vishnuvardhan Reddy**
Organic Farmer / Builder

**M. Nikhil Reddy** M.B.A.(F)
Industrialist

L. No. FGG/MA&UD/REP/ 102 /2024

Hyderabad
22nd July, 2024

To
The Prl. Secretary to Government
Municipal Administration & Urban Development department
Government of Telangana
Hyderabad

Sir,

**Sub :** Menace of stray dogs – Proposals from Forum for Good Governance to control stray dogs – Reg.

-: $ :-

Dog menace has attained a serious proposition in Telangana in general and GHMC limits in particular. As per the survey conducted by GHMC, there are close to 4 lakh stray dogs roaming in Hyderabad. The efforts made by the authorities like sterilizing the animal is not yielding any result. It is pathetic and heart rendering to see children are attacked. To control the stray dogs menace Forum for Good Governance has the following proposals to make.

1. There are no owners for the stray dogs roaming on the streets. As per sec. 249 of GHMC Act there is a provision to destroy the stray dogs. Taking shelter under this section stray dogs to be destroyed.
2. Few years back in Hakeempet locality there was a problem with wild boars. The concerned Forest officer keeping in view of the threat they likely to pose to people of the locality has permitted shooting of wild boars. Professional hunters were engaged and all the wild boars in the area were destroyed.
3. In villages the wild boars were damaging agricultural crops. To protect crops Government have authorized Sarpanchas to take action to kill the wild boars damaging crops.
4. In many wild life sanctuaries where the elephant population increases beyond the carrying capacity of the land the elephant population is culled.
5. Even in case of Tigers turning into man-eaters the tiger is ordered to be killed.

**Contd……2**

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: **040-23230334**, E-mail: **ffggapindia@gmail.com**, Website: **www.fggindia.org**

5. Monkeys are causing serious damage to crops and sometime hurting, the people. Forest department of the state tried to control it by catching them, sterilizing and keeping them in cages specially designed and providing food till their death. Similar scheme can be thought of in case of stray dogs also.
6. Here the stray dogs are becoming like man eaters, in some cases attacking children and eating. There is therefore an urgent need to destroy the stray dogs.
7. It is reported in a section of the press that in GHMC area, for every 20 people there is a stray dog ready to pounce on kids and elders.
8. The half hearted attempt by GHMC to sterilize the dogs is not going to solve the problem. The claim of GHMC that they have sterilized more than 3 lakh stray dogs is a farfetched claim.
9. Where there is food around dogs breed and multiply very fast. People in colonies should restrain from offering food to stray dogs. Likewise, meat shops and hotels should restrain from throwing the meat and food waste on the streets.

**Guidelines of Animal Welfare Board of India :**

It deals mostly with standard operating procedure in dog bite incidents which are not practible and Ethiopian to say the least. GHMC has no facility to follow the guidelines issued by Animal Welfare Board of India. The Animal Welfare Board has issued S.O.P. keeping in view of once in a while doge bite cases. Here is a case where day in in and day out dog attacks are reported from various part of the state. The Animal Welfare Board, it appears, has more concerned about the safety and welfare of the stray dog then the human beings.

Supreme Court of India in its order dated 18th November 2015 has observed that "**There can be no trace of doubt that there has to be compassion for dogs and they should not be killed in an indiscriminate manner, but indubitably the lives of the human beings are to be saved and one should not suffer due to dog bite because of administrative laps**".

Forum for Good Governance requests the Principal Secretary MA&UD department to keep the lives of human beings above the lives of stray dogs and order to kill the furious and aggressive dogs.

Yours Sincerely

**M. Padmanabha Reddy**
President
Forum for Good Governance

**Copy to** Commissioner, GHMC

# మనుషుల రక్షణ అవసరమని గుర్తించాలి

- వీధికుక్కలను చంపేందుకు సిబ్బందికి ఆదేశాలివ్వండి
- మున్సిపల్ ముఖ్య కార్యదర్శికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ




**దిశ, తెలంగాణ బ్యూరో:** కుక్కల రక్షణ కంటే మనుషుల రక్షణే అవసరమని గుర్తించి భయంకరంగా వీధుల్లో తిరుగుతున్న వీధికుక్కలను చంపేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి కోరారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి ఈ మేరకు సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో వీధి కుక్కల బెడద పెరిగిందని, జీహెచ్ఎంసీ సర్వే ప్రకారం కేవలం ఒక హైదరాబాద్‌లోనే సుమారు 4 లక్షల శునకాలు ఉన్నాయని తేలిందన్నారు. జీహెచ్ఎంసీ చట్టం సెక్షన్ 249 ప్రకారం యాజమానులు లేని వీధి కుక్కలను చంపివేయవచ్చని తెలిపారు. జీహెచ్ఎంసీలో భారత ఏనిమల్ వెల్ఫేర్ బోర్డు సలహాలు పాటించడానికి సరైన యంత్రాంగం లేనందున ఆ బోర్డు సలహాలు కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. బోర్డు వారి సలహాలు.. ప్రజల ప్రాణాల కంటే కుక్కల ప్రాణాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2015 నవంబర్ 18న సుప్రీం కోర్టు..'కుక్కలను మానవతా దృక్పథంతో చూడాలన్న దానిపై ఎలాంటి అభ్యంతరం లేదు. వాటిని విచ్చలవిడిగా చంపరాదు. కానీ మనుషులను కుక్కల బారినుంచి కాపాడుట కూడా ముఖ్యమైనదేనని, పాలనా యంత్రాంగం అలసత్వం వల్ల కుక్కకాటుతో ప్రజలెవరూ బాధపడకూడదు' అని పేర్కొందని గుర్తుచేశారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వీధి కుక్కలను చంపేందుకు జీహెచ్ఎంసీ సిబ్బందికి తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

ABN ఆంధ్రజ్యోతి

# వీధి కుక్కలను చంపేందుకు ఆదేశాలివ్వండి

## ▸▸ మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి ఎఫ్‌జీజీ లేఖ

మనుషుల ప్రాణాలకు ముప్పుగా మారిన వీధి కుక్కలను చంపడానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి.. మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారు. పసి పిల్లలను వీధికుక్కలు తీవ్రంగా గాయపర్చడం, శరీర భాగాలను తినడం వంటివి టీవీల్లో చూసినప్పుడు హృదయం కలచివేస్తోందన్నారు. జీహెచ్ఎంసీ సర్వే ప్రకారం హైదరాబాద్‌లో 4 లక్షల శునకాలున్నాయని తేలిందని చెప్పారు. సుప్రీంకోర్టు అభిప్రాయంపై అభ్యంతరం లేదని.. కానీ కుక్కల బారి నుంచి మనుషుల ప్రాణాలను కాపాడటమూ ముఖ్యమన్నారు.

Hyderabad Main_I, 23/07/2024, Page 03

© 2024 All Rights Reserved. Powered by *Summit*

1

# All strays must be killed, says Forum

**DC CORRESPONDENT**
**HYDERABAD, JULY 22**

The Forum for Good Governance has urged the state government to control the menace of stray dogs by taking all necessary measures including killing them, as per the GHMC Act 249.

According to a GHMC survey, there were close to 4 lakh stray dogs and the forum doubted the corporation's assertion that about 3 lakh of them had been sterilised. The forum said the efforts of sterlising dogs had not yielded results.

In its representation to the principal secretary, municipal administration and urban development department, the forum expressed shock over incidents of stray dogs attacking children.

"The government appointed professional hunters a few years back to kill wild boars in Hakimpet. The government gave a similar directive to sarpanches to kill the wild boars that were damaging crops. When the elephant population increases in wildlife sanctuaries, they are culled," the forum pointed out.

"With enough food, the dogs breed and multiply very fast. People in colonies should refrain from offering food to stray dogs. Likewise, meat shops and hotels should refrain from throwing meat and food waste on the streets," forum president M. Padmanabha Reddy said in his representation.


THE HANS INDIA

# FGG writes to govt on stray menace

HANS NEWS SERVICE
HYDERABAD

THE members of the Forum for Good Governance (FGG) on Monday submitted a representation letter to Principal Secretary of Municipal Administration Dana Kishore regarding the control of the stray dog menace. They also provided several suggestions for addressing the issue. The members pointed out that the stray dog menace has become a serious proposition in Telangana, particularly within GHMC limits. According to a survey conducted by the GHMC, there are close to four lakh stray dogs roaming in Hyderabad. Efforts by authorities, such as sterilisation programmes, have not yielded significant results. It is both tragic and distressing to see children being attacked.

Proposing several measures, Padmanabha Reddy, president of FGG, said, "Stray dogs roaming the streets have no owners. According to Section 249 of the GHMC Act, there is a provision to destroy the stray dogs. The GHMC's half-hearted attempt at sterilisation is unlikely to solve the problem. Their claim of having sterilised over 3 lakh stray dogs is a farfetched claim. Additionally, it would be beneficial if residents refrained from feeding stray dogs. The MA and UD department should prioritise human safety over stray dogs and implement more effective solutions."



# కుక్కల బెడద నుంచి పబ్లిక్‌ను కాపాడండి

- మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎఫ్ జీజీ లేఖ

**హైదరాబాద్, వెలుగు:** కుక్కల బెడద నుంచి పబ్లిక్ ను కాపాడాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రెసిడెంట్ పద్మనాభరెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు పలు సూచనలతో సోమవారం మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ కు ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని, జీహెచ్ ఎంసీ సర్వే ప్రకారం హైదరాబాద్ లోనే 4 లక్షల కుక్కలు ఉన్నాయని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ మధ్యకాలంలో కుక్కలను స్టెరిలైజ్ చేసి వాటి బెడదను తగ్గించడానికి జీహెచ్ ఎంసీ చేసిన ప్రయత్నం ఏ మాత్రం ఫలితాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. పసిపిల్లలను వీధి కుక్కలు వెంబడించి తీవ్రంగా గాయపరచడం టీవీల్లో చూసినప్పుడ చాలా బాధగా ఉందని ఆయన లేఖలో గుర్తు చేశారు. ఓనర్లు లేని కుక్కలను చంపాలని ఆయన సూచించారు. పబ్లిక్ కు నష్టం కలిగిస్తున్న అడవి పందులను, కోతులను చంపుతున్నారని, అదే విధంగా కుక్కలనూ చంపాలన్నారు. స్టెరిలైజేషన్ కార్యక్రమంపై జీహెచ్ ఎంసీ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. మాంసం, ఇతర తినుబండారాలు రోడ్ల మీద వేయడం వల్లే కుక్కల సంఖ్య పెరుగుతోందని, వీటికి అడ్డుకట్ట వేయాలని పద్మనాభరెడ్డి కోరారు. "కుక్కలను మానవతా దృక్పథంతో చూడాలన్న దానిపై ఎటువంటి అభ్యంతరం లేదు. వాటిని విచ్చలవిడిగా చంపరాదు. కానీ, మనుషులను కుక్కల బారినుంచి కాపాడడం ముఖ్యమే. పాలనా యంత్రాంగం అలసత్వం వల్ల ప్రజలు కుక్క కాటుతో బాధపడకూడదు" అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన లేఖలో పేర్కొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# కుక్కల కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యం!

- ప్రభుత్వానికి 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' లేఖ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రమాదకర రీతిలో స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలను చంపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి సోమవారం లేఖ రాశారు. "ఒక్క హైదరాబాద్‌లోనే 4 లక్షల వీధి కుక్కలు ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట కుక్క కాటు కేసులు నమోదవుతున్నాయి. భారత జంతు సంక్షేమ సంఘం మార్గదర్శకాలు ఆచరణయోగ్యంగా లేవు. ప్రజల ప్రాణాల కన్నా కుక్కల ప్రాణాలకే ప్రాధాన్యం ఇచ్చేలా నిర్ణయాలు ఉన్నాయి. కుక్కలను మానవతా దృక్పథంతో చూడాలనడంలో అభ్యంతరం లేదు. విచ్చలవిడిగా వాటిని చంపకూడదు. మనుషులను కుక్కల బారి నుంచి కాపాడటం కూడా ముఖ్యం. పాలనా యంత్రాంగం అలసత్వం కారణంగా ప్రజలెవరూ కుక్కకాటుతో బాధపడకూడదు అని సుప్రీంకోర్టు ఓ తీర్పులో స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో కుక్కల రక్షణ కంటే మనుషుల రక్షణే ముఖ్యం. వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను చంపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలి" అని పద్మనాభరెడ్డి లేఖలో పేర్కొన్నారు.

GH +

Date : 23/07/2024 EditionName : GREATER HYDERABAD PageNo :

విజయక్రాంతి
VOICE OF TELANGANA

# వీధి కుక్కలను చంపేయాలి

- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 22 (విజయక్రాంతి): ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న వీధి కుక్కలను చంపేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం పద్మనాభరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్‌కు లేఖ రాశారు. గ్రేటర్ హైదరాబాద్ పరధిలోని 4 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ చేసి కుక్కల బెడదను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలు ఇవ్వడం లేదన్నారు. జీహెచ్ఎంసీ చూపించే లెక్కలకు ఎలాంటి ఆధారాలు లేవని విమర్శించారు. జీహెచ్ఎంసీ చట్టం సెక్షన్ 249 ప్రకారం యాజమానులు లేని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే వీధి కుక్కలను చంపివేయాలని ప్రభుత్వానికి సూచించారు.

23/07/2024 | Main Edition | Page : 7
Source : https://epaper.vijayakranthinews.com/